18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 15 ఏప్రిల్ 2025 | పేజీలు 9

# వేంకటేశ్వర స్వామి వారి సేవలో అన్నా లెజినోవా



**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామివారిని ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా దర్శించుకున్నారు. సోమవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలుఅందజేశారు. పట్టువస్త్రంతో సత్కరించారు. దర్శన అనంతరం ఆలయం ముందు గల అఖిలాండ వద్దకు వెళ్లారు. కర్పూరం వెలిగించి కొబ్బరి కాయ కొట్టి స్వామి వారికి సమర్పణ చేశారు. అనంతరం బేడి ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు.

మాటల్లోనే నిరుద్యోగ సేవలో నంతా దేక్‌త్తడి

ప్రభుత్వ బడిపంతుళ్లను బలి పశువులుగా

నేతా"ధికారులు అండదండలతో కోచింగ్ పేరుతో దోపిడి పర్వం

# 'ప్రాడర్'!!






ఆయన లీడర్ కాదు.. ల్యాడర్ అంతకన్నా కాదు.. "మేజర్ న్యూస్" చెబుతోంది.. ఆయన ఒక ప్రాడర్. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోని ఆ కొందరు నేతా"ధికారుల అండదండలతో కోచింగ్ పేరుతో దోపిడీ పర్వం సాగిస్తున్నారు. తాను నిర్వహించే శ్యామ్ కోచింగ్ సెంటర్ కోచింగ్ సెంటరే కాదని అది ఒక ఉద్యోగుల కర్మాగారం అంటూ అక్కడి నుండి మొదలెట్టి అన్ని తప్పుడు మాటలు వల్లే వేస్తూ ప్రభుత్వ నిబంధనలను తూచ్ అని తుంగలో తొక్కి నిరుద్యోగులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నట్టు తెలిసింది.

తిరుపతి, మేజర్ న్యూస్

- ఉద్యోగం గ్యారెంటీ పేరుతో బాహాటంగా తప్పుడు ప్రకటనలు
- తానే నెంబర్ వన్ అంటూ ఇతర కోచింగ్ సెంటర్లపై తప్పుడు సంకేతాలు
- నిబంధనలు తూచ్.. కూటమి ప్రభుత్వాన్ని నిలువునా మోసం

పేజీ 8

## కార్యదర్శిని పొమ్మనలేక పొగ పెట్టిన

# భాస్కరుడు

- కార్యదర్శికి తెలుగు తమ్ముడి వేధింపులు
- తూకివాకంలో ఆయనో అనధికార సర్పంచ్
- మాట వింటే విధులు.... వినకపోతే బదిలీలు
- అనధికార వేటు ఎమ్మెల్యేకి తెలుసా..! తెలియదా...?
- సెలవు తీసుకోమంటూ ఈఓపీఆర్ అండ్ ఆర్డీ ఒత్తిళ్లు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పార్టీ అధికారంలోకి వచ్చింది ఇంకేముంది అంతా మనం అనుకున్నట్టే జరుగుతుంది. కూటమిలో భాగంగా టీడీపీ ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్ రెడ్డి గెలిచాడు. ప్రభుత్వమే మన చేతిలో ఉంది ఇంకేముంది పంచాయతీలో మనం ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగించాలనుకున్నాడు ఓ పూర్వ సర్పంచ్. ఇక ఆలోచించకుండా అనుకున్నది అనుకున్నట్టు వ్యవహరించి తన మెదడుకు పదును పెట్టిమరీ తన సామాజిక వర్గానికి చెందిన పంచాయతీ కార్యదర్శిని ఏరికోరి మరి తెప్పించుకున్నాడు. తన సామాజిక వర్గం కార్యదర్శుఉంటే ఏమన్నా చేయగలం ఏం చేసినా జరిగి పోతుందనుకొని తెచ్చుకున్నాడు. సరిగ్గా ఆరు నెలల

మిగతా 2లో



LEAVE APPLICATION

| | | |
|---|---|---|
| 1 | Name of the Employee | P.BALAJI |
| 2 | Employee ID | 1151628 |
| 3 | Designation in Grama Sachivalayam | Panchayath Secretary Gr-I |
| 4 | Name of the Grama Sachivalayam & Address | Thukivakam Grama Panchayath |
| 5 | Leave Apiying Date | 11.04.2025 |
| 6 | Leave Required Vacation Dates | Dt. 16.04.2025 to Dt. 22.04.2025 (7 Days) |
| 7 | Before Using Leaves | |
| 8 | These holidays are all used Leaves | |
| 9 | Remaining Balance Leaves | |
| 10 | Leave Purpose | Health Problem |
| 11 | Signature of the Employee (with Stamp) | |



## కోదండ రాముని సేవలో చిత్తూరు ఎంపీ, ఎమ్మెల్యే

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని కొదండ రామస్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన సీతారాముల వారి కల్యాణోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి పాల్గొన్నారు. ఊరేగింపుగా సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో జరిగిన సీతారాముల వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, అర్చకులు వీరికి వేద ఆశీర్వచనం అందించి, స్వామి వారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- మన రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉంది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం, వారి జీవితం ఆదర్శనీయం, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, భావితరాల దిక్సూచి, భారత రాజ్యాంగ నిర్మాత అని, మన రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఉదయం భారత రాజ్యాంగనిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వారి విగ్రహానికి తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మునిసిపల్‌కమిషనర్ నారపురెడ్డి మౌర్య, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, డివిఎంసి సభ్యులు, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించు కుంటున్నామని, శుభాకాంక్షలు తెలిపారు. డా.బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో తాను కూడా ఇన్స్పైర్ అయ్యానన్నారు. అంబేద్కర్ విద్యతోనే మంచి మార్పు సాకారం చేయొచ్చు అని నమ్మిన గొప్ప వ్యక్తి అని, నిరుపేద కుటుంబం నుంచి వచ్చినా, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా కూడా తాను చదువుకున్న విద్యతో ఎంతో ఉన్నతమైన రాజ్యాంగాన్ని రచించారని, ఆయన

మిగతా 2లో



## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తండ్రి బాటలో తనయుడు హామీలు అమలు దిశగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అడుగులు వేస్తున్నారని శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నేత లక్కమనేని మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గోపాలన్న జన్మదినం- నిరుద్యోగ యువతకు వరం.. ఈనెల 15మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## రేషన్ బియ్యం స్వాధీనం.. కేసు నమోదు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వెహికల్ నెంబర్ ఎపి16 టిఐ 2667 వాహనాన్ని అధికారులు పట్టుకున్నారు.



వివరాల్లోకి వెళితే నాయుడుపేట పూతలపట్టు 71వ జాతీయ రహదారి చావాలి వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. సమాచారం అందుకున్న అధికారులు రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గోపినాథ్ రెడ్డి 30బస్తాలను, రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని స్థానిక ఎస్సై కె నాగరాజు స్వాధీనం చేసుకొని స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో భగత్ సింగ్ కాలనీలో బిజెపి ఎస్సీమోర్చా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జయంతిని పురస్కరించుకొని ఈరోజు దేశమంతా మహా యజ్ఞంలా ఉత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. ఈరోజు అంబేద్కర్ ను ప్రతి రాజకీయ పార్టీ సోషల్ వర్కర్లు కుల సంఘాలు ప్రతి ఒక్కరు స్మరిస్తున్నారు దీనికి కారణం భారత రాజ్యాంగ నిర్మాత ఆయన రాసిన రాజ్యాంగమును అనుసరించి మనం పరిపాలన సాగిస్తున్నామన్నారు. రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి అని రాబోయే కాలంలో బడుగు బలహీన వర్గాల దళిత రాజ్యాధికారం రాబోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జగదీష్ ఉపాధ్యక్షులు నాగరాజా శివమల్లికా రాణి బాబు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని అంబేద్కర్ కూడలి వద్ద



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన.భారత రత్న గ్రహీత, బడుగు బలహీన వర్గాల వారు ప్రేమగా బాబాసాహెబ్ అని పిలుచుకునే అంబేద్కర్ జీవితం నేటికీ ఎంతో మందికి ఆదర్శం. ఆయన మాటలు పేదలు తమ హక్కుల కోసం తమ గళాన్ని వినిపించేలా ప్రేరేపిస్తాయి. ఈ కార్యక్రమంలో మాజీ డివిజనల్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, లోకనాథం, వెంకటేష్ నరేష్, మురళి, అశోక్, శంకర్ మండలంలోని దళితులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రారంభించిన బీఎంజీ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పట్టణంలో నూతనంగా ఎస్ఎల్‌వి డిజిటల్ ఫ్లెక్స్



ప్రింటింగ్‌ను ప్రారంభించిన టిడిపి యువ నాయకులు, రేణిగుంట గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు ఎంజీ రెడ్డి బుల్లెట్ రాజా. ముందుగా పూజా కార్యక్రమంలో పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంజీ రెడ్డికి ఘనంగా సత్కరించిన డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ సిబ్బంది. అనంతరం ఎంజీ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో లేని విధంగా మన రేణిగుంటలో ఆధునిక డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రారంభించడం ఆనందంగా ఉందని, అతి తక్కువ ధరకే కస్టమర్లకు సేవలందించడం యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

## విశ్వ దార్శనికుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నీలిమలో నిండు తేజం,విశ్వ దార్శనికుడు డాక్టర్ బాబా



సాహెబ్ అంబేద్కర్ అని ఎస్‌వి.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్వీయ సంకల్పానికి ప్రతిరూపమని, అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి, విద్యే ఆయుధంగా ధరించి సమాజాన్ని సంస్కరించిన మేధావని, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేసిన మానవతావాదని, తన జీవితమే ఒక ఉద్యమంగా మలుచుకున్న యోధుడని,కుల వ్యవస్థ చీకటిని చిత్తు చేసిన జ్ఞాన దీప్తియని, హక్కుల కోసం పోరాడిన అరుదైన సాహసని, భారత ప్రజల గొంతుకగా రాజ్యాంగ రూపశిల్పిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.ప్రియవర్ధన బాబు,డా.సి.ఎల్.చెన్నా రెడ్డి,డా. కె.వేంకట రమణమ్మ, డా.వి.ప్రసన్న లక్ష్మీ, ఇ.లోకేష్‌రెడ్డి, ఏ.కే. బాలాజీ, సి.రేవతి,డి. అనురాధ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యదర్శిని పొమ్మనలేక పొగ పెట్టిన భాస్కరుడు

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత ఆయన గారు పొయ్యిపై పెట్టిన పప్పులు ఏమీ ఉడక్కపోవడంతో ఇప్పుడు కొత్త రాగమెత్తుకున్నాడు. ఏంటనే ఆరాగమే కదా అందరి సందేహం తక్షణమే నువ్వు దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్ళిపో. లేదంటే నా రాజకీయ బలమెందో చేసి చూపిస్తా అంటూ తుకివాకం పంచాయతీ కార్యదర్శికి తెలుగు తమ్ముడు తీవ్రస్థాయిలో బెదిరింపులు. వివరాల్లోకెళ్తే రేణిగుంట మండలంలో మేజర్ గ్రామ పంచాయతీలలో మరొకటి తూకివాకం గ్రామపంచాయతీ. సుమారు 14ఊర్లు కలిగిన ఈ పంచాయితీలో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సర్పంచ్ పరిపాలన కంటే ఓ తెలుగు తమ్ముడి పరిపాలనే అటు పంచాయతీకి ఇటు పంచాయతీ ప్రజలకు శాపంల మారుతుంది. గడిచిన 5 ఏళ్ల పరిపాలనలో కానరాని ఈ తెలుగు తమ్ముడు కూటమి ప్రభుత్వం వచ్చాక అంతా నాదే పంచాయతీ ప్రజలైన పంచాయతీ కార్యదర్శి అయిన నా మాట వేదవాక్కులా వ్యవహరించాలని బహిరంగ బెదిరింపులకు పాల్పడుతూన్న ఘటన ఈ పంచాయతీలో చోటు చేసుకుంటుంది. పంచాయతీ సర్పంచ్ ఎవరైతే ఏముంది మా పార్టీ అధికారంలో ఉంది అటువంటప్పుడు నేను చెప్పిన పనులే చేయాలి అంటూ పంచాయతీ పరిధిలో ఉన్న ఎర్రమరెడ్డిపాలెం ఉన్న కొన్ని భూములు న్యాయస్థానంలో ఉన్నప్పటికీ ఎన్ఓసి పత్రాలు ఇవ్వాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు తీసుకురావడంతో కుదరదని చెప్పిన పాపానికి నేను చెప్పినపని నువ్వు చేయకపోతే ఇక నా పంచాయతీలో నువ్వెందుకు అంటూ వెంటనే దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్ళిపో అంటూ కార్యదర్శికి బెదిరింపులు. ఈ పంచాయతీలో అంతా నా పెత్తనమే అంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే నాకే బాధ్యతలు అప్పగించాడని ఓ ఉన్నత అధికారి ద్వారా (ఈఓ.పిఆర్ అండ్ ఆర్డీ) ద్వారా తీవ్ర ఒత్తిడి తెస్తూ ఆరోగ్యంగా ఉన్న అధికారికి అనారోగ్యం పేరుతో సెలవు ఏడు రోజుల పాటు మంజూరు చేశారు. అదేంటంటే ఎమ్మెల్యే చెప్పాడు వెళ్ళిపో అంటూ పంచాయతీ కార్యదర్శికి సూచనలు జారీ చేశారట.

**తెలుగు తమ్ముడు అంతర మథనం..** ప్రభుత్వం వచ్చిన నాటినుండి ఈ పంచాయతీలో ఏ ఒక్కరు కూడా ఒక పని అంటూ నా దగ్గరికి ఏ ఒక్కరు కూడా రావడం లేదు అంతా నువ్వు చేస్తే ఇక స్థానిక టిడిపి నాయకుడిగా నేనెందుకు అంటూ బెదిరింపులు. కార్యాలయానికి పని అంటూ వచ్చిన ప్రజలను మొదట నేరుగా నా వద్దకు పంపిస్తే అప్పుడు నేను చేయమన్న వాళ్ళకి నువ్వు చేయాలంటూ విచిత్ర సూచనలు.

**అభివృద్ధి పథంలో నడిపే అధికారికి బదిలీ...** తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పంచాయతీ అభివృద్ధికి సంబంధించి విధులు చేపడుతున్న అధికారికి దీర్ఘకాలిక సెలవు పేరుతో బెదిరింపులు. పంచాయతీ ఆదాయం విషయంకొస్తే గతంలో (గతఏడాది) అక్షరాల 84 లక్ష రూపాయలు ఉన్న ఆదాయాన్ని ఈ ఏడాది ఒక కోటి 27 లక్షల రూపాయలు ఆదాయం రెట్టింపు చేసి ప్రభుత్వానికి లబ్ధిచేకూర్చి పాలన సాగిస్తున్న అధికారికి బదిలీ బెదిరింపులు ఏంటి అంటూ స్థానిక పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ఈఓపీఆర్ అండ్ ఆర్డీ పాత్ర...** ఈ పంచాయతీ కార్యదర్శి దీర్ఘకాలిక సెలవు వెళ్ళినప్పుడు తదుపరి అదనపు బాధ్యతలుగా మీరే ఈఓ.పిఆర్ అండ్ ఆర్డీ గా బాధ్యతలు స్వీకరిస్తారని నా కనుసున్నల్లో విధులు నిర్వహించొచ్చని ఈఓ.పిఆర్ అండ్ ఆర్డీ కి తెలిపినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై మండల ఎంపీడీవో అధికారిని వివరణ కోరెందుకు చరవాణిలో సంప్రదించక చరవాణి స్పందించలేదు. ఏదేమైనాప్పటికీ పంచాయతీకి ఆదాయం సమకూర్చి అవినీతికి పాల్పడుకుండా నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వహించే అధికారిని ఇలా రాజకీయ కక్షతో దీర్ఘకాలిక సెలవు అంటూ బదిలీ చేయడం సమంజసం కాదని స్థానిక పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజన్‌న్యూస్:** విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగం పట్ల బాధ్యతతో కూడిన అవగాహన కలిగి ఉండాలని స్థానిక భవాని నగర్‌లోని గీతం స్కూల్ ప్రిన్సిపాల్ కిన్నెర శ్రీదేవి విద్యార్థులకు సూచించారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం పాఠశాల నందు విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కోసం “అవర్ కాన్స్టిట్యూషన్ అవర్ ఇండియా”అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతి పెద్ద రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశం అని,ప్రపంచ పటంలో ఎంత సురక్షితమైనదన్న విషయాన్ని పిల్లలకు చక్కగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా ది కాన్స్టిట్యూషన్ డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యుల వేషధారణలో విద్యార్థులందరూ ఆనాటి వారి ప్రాముఖ్యతను తెలియజేసి అందరినీ అబ్బుర పరిచారు. విద్యార్థులు పాఠశాల చైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లును కలిసి అన్ని వర్గాల వారికి విద్యా సౌకర్యాలను తమ విద్యాసంస్థలలో కల్పించాలని కోరారు. అనంతరం పాఠశాల చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సేవలో తన వంతు పాత్ర నిర్వహిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

(మొదటిపేజీ తరువాయి)



స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టాలని అన్నారు. విద్యకు ప్రత్యామ్నాయం లేదు అని అన్నారు. మన దేశంలో విభిన్న సంస్కృతులు, భాషలు మతాలు ఉన్నాయని, గొప్ప రాజ్యాంగాన్ని రచించడం అనేది, సమాజానికి మార్గదర్శనంగా రచించడం అనేది ఆయన పలు గ్రంథాలు, పుస్తకాలు చదివి ఎంతో జ్ఞానాన్ని సముపార్జించి ఒక అద్భుతమైన అత్యున్నత రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని, దిక్సూచిగా చిరకాలం రాజ్యాంగం నేటికీ ఎంతగానో మార్గదర్శకంగా ఉందని, అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి చెందిన వారు కారని అందరికీ చెందిన వారని తెలిపారు. మన ప్రభుత్వం గడచిన పది నెలల్లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో సుమారు 160 పైన ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు 25 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతి గృహాల్లో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ నిధులు 25 కోట్లు రూపాయలు సమీకరించి మంజూరు చేసి అత్యవసర మరమ్మత్తులు, త్రాగు నీరు కిచెన్ షెడ్స్, మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ, ఫర్నిచర్ వాటిని రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన అద్భుత కార్యక్రమం ద్వారా టాప్ లో ఉన్న 10 శాతం మంది అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుదలకు సహకారం అందించడం గొప్ప కార్యక్రమం అని, మన జిల్లాలో కాన్సెప్ట్ కింద వీరిని గుర్తించడం జరిగిందనీ, అందరితో చర్చించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా ఏర్పాట్లు చేసారని కొనియాడారు. గత ప్రభుత్వంలో సంక్షేమ వసతి గృహాలు నిర్లక్ష్యం చేయబడ్డాయని, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని, అవసరమైన అదనపు నిధులను సమీకరించి మన జిల్లా కలెక్టర్ గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు చర్యలు చేపట్టారని, కలెక్టర్ కు బడుగు బలహీనర్గాలపై ఎంతో మమకారం ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ చేసిన మార్గదర్శనం, రాజ్యాంగం దిక్సూచిగా చిరకాలం గుర్తుంచుకోవాల్సినవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం కింద సుమారు 100 కోట్లు రూపాయలు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు, మౌలిక వసతుల కల్పనలో ఎస్సీ ఎస్టీ కాలనీలు, గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో ప్రాముఖ్యత ఉందన్నారు. పరస రత్నం మాజీ మంత్రి, మాజీ ఎంఎల్ఏ, డిప్యూటీ మేయర్ మునికృష్ణ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, స్టేట్ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ స్రవంతిలు మాట్లాడుతూ డా. బిఆర్. అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయులని, భారత రాజ్యాంగం నిర్మాతగా దిక్సూచిగా మార్గదర్శనం చేశారని, అంటరానితనం నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యా వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధ మహిళకు ఉత్తరక్రియలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** మెగా బ్రదర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో తిలక్ నగర్‌లో మృతి చెందిన అనాధ మహిళ గోవిందు మీరమ్మ ఉత్తరక్రియలు పట్టణంలోని ఓం సాయిరాం వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈనెల 4వ తేదిన మీరమ్మ మృతి చెందగా ఆమె పేరుతో ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. మీరమ్మ అంత్యక్రియలు, ఉత్తర క్రియలు ఆమె దాచుకున్న పొదుపు మొత్తంతో జరగడం విశేషం. తిలక్ నగర్ వాసులు మెగా బ్రదర్స్ సేవా సమితి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు మోహన్, మస్తాన్, ఓంకార్, మధు మరియు ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ కళ్యాణి పాల్గొన్నారు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని గుండమ్మ సెంటర్ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం సమాజ చైతన్యసమితి ఆధ్వర్యంలో అంబేద్కర్‌విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సమాజ చైతన్య సమితి నాయకులు డాక్టర్ ఉయ్యాల రామకృష్ణా రావు, ఎన్జీవో సంఘం వాకాడు తాలూకా అధ్యక్షుడు కృష్ణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు, రామాంజనేయులు, వేము దినకర బాబు, రంగనాథ్, వసంత్ కుమార్, రిటైర్డ్ డిఆర్ఓ నెల్లిపూడి బాలాజీ, డాక్టర్ శ్రీనివాసులు, సంతోష్ కుమార్, ప్రతాప్ కుమార్, ప్రసన్న కుమార్, కారల్, గాయం ఏడుకొండలు, గాయం ప్రసాద్, కుంభాల కోటయ్య, మామిడిపూడి మస్తానయ్య, సమాజ చైతన్య సమితి సభ్యులు పాల్గొన్నారు.



## సముద్రంలోకి 440 ఆలీవ్ రిడ్లీ తాబేళ్ళ పిల్లలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం పుడిరాదొరువు గ్రామపంచాయతీ నవాబుపేట వద్ద సముద్ర తీరంలో సోమవారం ఫారెస్టు అధికారుల సమక్షంలో సిబ్బంది ఆలీవ్ రిడ్లీ తాబేళ్ళ పిల్లలను సముద్రంలో విడిచి పెట్టారు. ఈ ఏడాది మూడో దఫా నవాబు పేట వద్ద ఉన్న తాబేళపిల్లల సంరక్షణా కేంద్రం (హేచరీ)లో దాదాపు 475 గుడ్లను సేకరించి పొదిగారు. అందులో 1440 పిల్లలు ఆరోగ్యంగా బయటకు రావడం జరిగింది. వాటిని పలు జాగ్రత్తలతో సముద్రంలో విడిచి పెట్టారు. మానవుని మనుగడకు ఎంతో దోహదపడే తాబేళ్లను చంపినా, వేటాడినా చట్టరీత్య నేరమని ఫారెస్టు అధికారులు తెలిపారు.



## ఆదర్శప్రాయుడు అంబేద్కర్

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని చిట్టమూరు ఎంపీడీఓ మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన్న బలరామయ్యలు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బిఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని పలువురన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అంకితమై పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది చెంగయ్య పాల్గొన్నారు.



## పాఠశాలల రద్దును నిరసిస్తూ అంబేద్కర్‌కు వినతి పత్రం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విద్యారంగాన్ని దెబ్బతీయడం, ప్రభుత్వ స్కూళ్లను మూసి వేయడాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నాటి సాయంత్రం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించి నిరసనను తెలియజేశారు. 117, 128 జీఓలను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం రద్దు చేసినట్టు నటించి, దొడ్డి మార్గంలో మెమోను తెచ్చి విద్యారంగాన్ని నిలువులోతు గోతిలో పూడ్చేందుకు సిద్ధపడిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, యుటిఎఫ్ రాష్ట్ర నేతలు జీవీ రమణ, ఎస్ఎస్.నాయుడు, ముత్యాల రెడ్డి, మణికంఠ తీవ్రస్థాయిలో విమర్శించారు.



**జీవకోనలో...** అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్ఆర్సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఎస్సీ విభాగం అధ్యక్షుడు తలారి రాజేంద్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితుల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు.



# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం... పలువురి నివాళులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గూడూరులో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం పట్టణంలో జరిగిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొని ఆయన ఘనతను కొనియాడారు. పట్టణ పరిధిలోని వాటర్ ట్యాంక్, రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వేస్టేషన్, పాత బస్టాండ్‌లోని టవర్ క్లాక్ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకుని చేసిన ఆవిష్కరణ ఫలితమే నేటికీ తాము పొందుతున్న ఫలాలన్నారు. కేక్‌కట్ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు పేద మహిళలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, తెలుగుదేశం నాయకులు బడుగు బలహీనవర్గాల సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**బీజేవైఎం ఆధ్వర్యంలో...** భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిద్దలూరు మనోజ్‌కుమార్ ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగరఅధ్యక్షులు శివశంకర్, బీజేవైఎం నాయకులు చైతన్య వసంత్ అశోక్ గురు ప్రదీప్ నవీన్ పాల్గొన్నారు.

**బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్...** బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏరియా ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రం వద్ద బెస్ట్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేశారు. ఆసుపత్రిలోని రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రేడ్, జ్యూస్‌లను ఆసుపత్రి సుపెరిండెంట్ షరీనా చేతుల మీదుగా పంపిణీ చేశారు. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ దాసరి చైతన్య ఈ కార్యక్రమంలో బూసి రవి, బూదురు గోపి, మల్లి, నిరంజన్, శ్రీను, కండక్టర్ శ్రీను, వెంకీ, సాయినాథ్, వినోద్ చిట్టెటి నిరంజన్ పాల్గొన్నారు.

**చిల్లకూరులో...** చిల్లకూరు మండలం తిక్కవరం, అంకులపాటూరు, చిల్లకూరు, చింతవరం, ఏరూరు, బల్లవోలు, వల్లిపేడు, పల్లమాల, నల్లాయగారిపాళెం తదితర గ్రామల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ఆయా గ్రామాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

### సోమసముద్రం అగ్రహారంలో అంబేద్కర్ ఊరేగింపు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో వాడు వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమసముద్రం అగ్రహారంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన్న బలరామయ్య, హంగ్‌యంగ్ కంపెనీ పిఆర్ఓ నాగూర్ బాబులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అంబేద్కర్ విగ్రహాన్ని పురవీధుల్లో తప్పెట్లు, తాళాలు, బాణాసంచా వేడుకల నడుమ ఊరేగించారు. ఎల్లూరులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మీజూరు మాధవ్, పలువురు నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేపట్టినయువత జయంతి వేడుకలను నిర్వహించారు. గుణపాడులో అంబేద్కర్ విగ్రహస్థాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించి, అన్నదాన, సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్లపూడి వెంకటరమణయ్య, లాయర్ దాసరి అశోక్ కాంప్లె, పనబాక హేమంత్, లాయర్ పుచ్చల పల్లి రమణయ్య,పిండి కేశవ్, భూపతి మోహన్ సాయి, మీజూరు శ్రీనివాసులు, రాజమణి, నాగేంద్ర, ప్రసన్, శ్రీహరి, సంతోష్‌లతో ఆయా గ్రామాల యువత, మహిళలు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి మండలరెవెన్యూ ఆఫీసులో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మండల రెవెన్యూ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్ భారతీయ సమాజానికి ఎనలేని సేవలు చేశారని ఆయన గొప్ప సంఘ సంస్కర్త, న్యాయవాది, ఆయన ఒక వర్గానికి ఒక మతానికి చెందిన వాడు కాదు. అన్ని వర్గాలకు మతాలకు అతీతంగా ఆదర్శప్రాయుడి గా నిలిచాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భాగ్యలక్ష్మి, డిప్యూటీ తహసీల్దారు రామచంద్రయ్య, ఆర్ఐ కృష్ణవేణి, వీఆర్వో చంగల్ రాయులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## డీఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులు

**నగరి, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నగరి డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, డీఎస్పి కార్యాలయం సిబ్బందితో డా. బిఆర్. అంబేద్కర్ చిత్ర పటం నకు పూల మాలా వేసి నివాళులర్పించారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్ రామయ్య అధ్యక్షతన కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తహసిల్దార్ మాట్లాడుతూ భారతదేశా రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. 1891ఏప్రిల్ 14న జన్మించిన ఆయన సామాజిక న్యాయం, సమానత్వం, అట్టడుగు వర్గాల సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పిగా, అతను పౌరులందరి నేపథ్యంతో సంబంధం లేకుండా వారి హక్కులను సమర్థించే ఫ్రేమ్‌వర్క్‌ను నిర్ధారించాడు. డాక్టర్ అంబేద్కర్ రచనలు రాజ్యాంగానికి మించినవి. అతను ఒక ప్రముఖ సంఘ సంస్కర్త, లోతుగా పాతుకుపోయిన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ దళితుల హక్కుల కోసం వాదించాడు. భారత దేశం కోసం అంబేద్కర్ దృష్టిలో కుల, మత, లేదా లింగ భేదాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు ఉండే సమాజం ఉంది. అతని వారసత్వం నేటికీ సంబంధితంగా ఉంది, సామాజిక న్యాయం అందరికీ సమానత్వం కోసం పోరాడడం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉన్నతమైన స్థితి వైపు నడవాలని ఆ మహనీయుడు వేసిన బాటలో అందరూ నడవాలని ఆకాంక్షించారు.




**పత్రికా ప్రకటన**

ఈ దినము అనగా 12-4-2025వ తేదిన నా పాస్‌పోర్ట్ నెంబరు 24362940 నెంబరు గల ఇండియన్ పాస్‌పోర్ట్ నేను చిత్తూరు పోవుటకు బంగారు పాళ్యం బస్టాండు నందు వుండగా జారిపోయినది. ఎక్కడ వెతికినా కనబడలేదు. కనుక గాండ్ల దొరసామిశెట్టి S/o. సుబ్రమణ్యం శెట్టి, టేకుమంద గ్రామం, టేకుమంద పంచాయితీ, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా. పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికితే ఈ నెంబరుకు తెలుపగలరు.

ఫోన్: 80082 71148

ఇట్లు:
గాండ్ల దొరసామి
టేకుమంద పంచాయితీ, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా.

# రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ బాటలో నడుద్దాం

**– ఎమ్మెల్యే బొజ్జల సుధీర్, కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కోలాహలంగా ఎన్డీయే కూటమి అధినేతలు శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతో కలసి ఆయనకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ ఏడాది 135వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడి సేవలను స్మరించుకునేందుకు, ఘన నివాళులు అర్పించేందుకు యావత్ భారతదేశం ఎన్డీయే కూటమి అధినేతలు. ప్రజలు సిద్ధమ య్యారని సుధీర్ రెడ్డి బీజేపీ నేత కోలా ఆనంద్ వ్యాఖ్యనించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి అపురూపమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కలసి మాట్లాడుతూ డాక్టరు బీ.ఆర్. అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడని భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖపాత్ర నిర్వహించారని, ఆయన అందిం చిన రాజ్యాంగ అంశాలతో అణగారిన వర్గాల అభ్యుదయ ప్రయత్నాలు భాగమే భారతదేశాన్ని 2047కి ప్రపంచంలో అత్యంత శక్తవంతమైన దేశంగా అవతరించే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. బీజేపీ నేత కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు, మిన్నల రవి రెడ్డి, పేట బాలాజీ, మునిరాజ నాయుడు, ఎస్వీ రమణ, కంఠం రమేష్, గరికపాటి రమేష్ బాబు, కొండేటి గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, మునిరాజ యాదవ్, గదిపాకుల గోపి, సుబ్బయ్య, డిల్లీ, బాలాజీ, ఈశ్వర్ రెడ్డి, వేదం కృష్ణయ్య, ఇమ్మిడిశెట్టి మోహన్, గదిపాకుల యతీష్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, సజ్జ హరీష్, గిరిధర్ సాయి, హుకీం సింగ్, చైతన్య, సిద్ధూ శ్రీనివాస్, నాని, తులసి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో పండుగలా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కుప్పం,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని వేడుకలను కుప్పం పట్టణంలో పండగలా నిర్వహించారు. కుప్పం పట్టణంతోపాటు మండల కేంద్రాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆద్వర్యంలో అంబేద్కర్ ఉత్సవం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టీడీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,కుప్పం టీడీపీ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీ.ఎస్. మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, టీడీడీ బోర్డ్ మెంబర్ శాంతారామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం .. దేశ అభివృద్ధి కోసం, బీద బడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకారమే ఈరోజు మనం స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని చెప్పారు. అంబేద్కర్ జయంతి భారతరత్న , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, సోమశేఖర్, సురేష్ కుమార్, జాకీర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్,నియోజకవర్గ మహిళా మండల అధ్యక్షురాలు అనసూయమ్మ, త్రిలోక్ భాగ్యలక్ష్మి, వసంతమ్మ, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ పాఠశాలల వల్ల ఎక్కడ బడులు మూతపడవు

**– నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు..**




**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మోడల్ ప్రైమరీ పాఠశాలల వల్ల ఎక్కడ కూడా ప్రభుత్వ బడులు మూతపడవని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులు కే శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరాజు తో పాటు పలువురు ఆ సంఘ నేతలు మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలు ఉద్యోగస్తుల మొండి బకాయలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిందని అందుకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నీ ఎంతో సంతోషిస్తున్నాయన్నారు. మిగిలిన బకాయిలను కూడా త్వరలో విడుదల చేయాలని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేయాలని దాంతోపాటు ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డీలను వెంటనే విడుదల చేయాలి అనే ప్రతిపాదనను కూడా ప్రభుత్వాన్ని మీడియా ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మూడవ ప్రైమరీ పాఠశాలల వల్ల ఎక్కడ పాఠశాలలు మూతపడవని ఇంకా ప్రభుత్వము అంగన్వాడీలను కూడా ప్రాథమిక పాఠశాలలో విలీనం చేసి పూర్వ ప్రాథమిక విధులు కూడా ఉపాధ్యాయులతో బోధించే విధంగా ప్రయత్నాలు చేపట్టిందన్నారు. ఉపాధ్యాయుల బదిలీల చట్టం తేవడం వల్ల సిఫారసు బదిలీలకు అడ్డుకట్ట వేసినట్లేనని దీనివల్ల సిఫారసులు ఏమాత్రం పని చేయమన్నారు. సీనియార్టీ ప్రకారం ఉపాధ్యాయ బదిలీలు జరుగుతాయని, దీనివల్ల ఉపాధ్యాయ అందరూ ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బదిలీల కోసం సీనియర్ లిస్టు తయారు చేయడం ద్వారా ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అర్హత గల వారికి సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ వస్తాయన్నారు. త్వరలో 10 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు సన్నహాలు ప్రారంభించారని గుర్తు చేశారు. విజయవాడలో ఉన్న 120 ఎస్జీటీ పోస్టులను అప్ గ్రేడేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరమన్నారు విద్యావ్యవస్థలలో నాణ్యమైన విద్యను బోధించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైమారావు, ఆ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు పలువురు ఆ సంఘం నేతలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వల్లే...తిరుపతి-కాట్పాడి రైల్వే డబ్లింగ్ లైన్ పనులు మంజూరు

## చిత్తూరు రైల్వే స్టేషన్లో కూటమి నేతల విజయోత్సవం

## – పీఎం, సీఎం, ఎంపీలకు ధన్యవాదాలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో, దేశంలో కూటమి ప్రభుత్వాల వల్లే చిత్తూరు ప్రజల చిరకాల కోరిక అయిన తిరుపతి–కాట్పాడి రైల్వే డబ్లింగ్ లైన్ పనులకు ఆమోదం లభించిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సోమవారం ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, ఎమ్మెల్యేలు మురళీమోహన్, పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి చిత్తూరు రైల్వే స్టేషన్ ను పరిశీలించి విజయోత్సవాన్ని పంచుకున్నారు. సందర్భంగా జిల్లా పార్టీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. చిత్తూరు ప్రజల చిరకాల కోరిక అయిన కాట్పాడి–తిరుపతి రైల్వే రెండో లైన్ ప్రతిపాదనలను కేంద్రంలోని కూటమి ప్రభుత్వం ఆమోదించడం, పనులు కోసం రూ.1.332 కోట్లు మంజూరు చేయడం వెనక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు కృషి మరువలేనిది అన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జిల్లాను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, మౌలిక సదుపాయా లను మరింత ఆధునీకరించి ప్రజలకు అందించడానికి కృషి చేస్తారన్నారు. విజన్ కలిగిన సీఎం గారు ఆధ్వర్యంలో విజన్ కలిగిన ఎంపీ పనిచేస్తున్నారని.. కేంద్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు రావలసిన మరిన్ని అభివృద్ధి పనులు త్వరలో సాధిస్తారని నమ్మకం ఉందన్నారు. రైల్వే డబ్లింగ్ లైన్ పనులకు ఆమోదం పొందినట్లే.. జిల్లాకు మ్యాంగో బోర్డు, రహదారుల అభివృద్ధి, ఇండస్ట్రియల్ కారిడార్ తెస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నగరంలో మెసానిక్ మైదానం వద్దనున్న రైల్వే లైన్ పై బ్రిడ్జి మంజూరు అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం.. ప్రజల సంక్షేమం అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, న్యాయ శాస్త్ర కోవిదుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరికీ ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సీఆర్ రాజన్, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వి.సురేంద్రకుమార్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, టిడిపి నాయకులు త్యాగరాజన్, అశోక్, శశికర్‌బాబు, మేసక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుమూరులో దంచి కొట్టిన గాలివాన

## -పలుచోట్ల నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

## – రహదారుల పైన నెలకొరిగిన వృక్షాలు



**పెనుమూరు మేజర్ న్యూస్:** గాలి వాన బీభత్సం సృష్టించింది. సోమవారం ఉదయం నుండి ఎండ తీవ్రత ఉక్కపోతతో కొనసాగి. సుమారు 45 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయింది. ఇది సాధారణం కంటే 5 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయింది. దీంతో తీవ్ర అసౌకర్య వాతావరణం నెలకొంది. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వాతావరణం ఒకసారిగా మారిపోయింది. ఆకాశంలో మేఘావృతమైంది. కారు మబ్బులతో ఆహ్లాదకరంగా వాతావరణం ఏర్పడింది. బలమైన ఈదురు గాలులతో జడివాన మొదలైంది. కొంతసేపటికే గాలి వాన బీభత్సం సృష్టించింది. సోమవారం పెనుమూరు లో అకాల వర్షంతో బలమైన గాలులు వేయడంతో మండలంలోని చిన్న కలికిరి, మఠం పల్లి, పలుచోట్ల గాలివాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు విరిగి ధ్వంసం అయ్యాయి. అదేవిధంగా పలు గ్రామాలలో వరి పంట నేలకొరిగింది. దీంతో రైతులు ఆవేదనకు గురయ్యారు.









# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## – చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భవనం నందు సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జి.చిన్నయ్య,ఆర్డీఓ శ్రీనివాసులు,మాల ఫైన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు, డి వి యం సి సభ్యుల తో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి .ఆర్ .అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో గౌరవం పెరుగుతుందని,సమాజంలో స్త్రీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా చదువు అవసరం అన్నారు. స్కూల్స్ కళాశాలలో ఆడపిల్లలు చదువుకొనడానికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయని బాగా చదువుకోవలన్నారు. పిల్లలకు ఆస్తులు పాస్తులు కంటే చదువు ఇవ్వాలని చదువుతోపాటు సరైన దారిలో వెళ్లాలన్న అవగాహన కలిగించాలన్నారు. ఉద్యోగం లేదా వ్యాపారం లో రాణించాలని ముక్యంగా చదువు ముఖ్యమని తెలిపారు.




చదువు కున్న యువతకు వారి నైపుణ్యం ను బట్టి కి నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా వారికి ఎందులో నైపుణ్యం కలదు గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం తద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదన్నారు. డ్వాక్రా సంఘాలలో మహిళలకు రుణాలు తీసుకొని దాని ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో గౌరవముగా జీవించాలన్నారు. ప్రతి ఇంటిలో ఒక వ్యాపార పారిశ్రామిక వేత్తలాగా ఎదగాలని, మనం ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా మనమే పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే స్థాయికి వెళ్లాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకొని సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. చదువుకున్న వారు చిన్న పరిశ్రమల ఏర్పాటుకు వ్యాపారులు చేసుకొనుటకు ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే జిల్లా కేంద్రం లో ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే పీజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జెసి అందుబాటులో ఉంటారని మీ సమస్యలను కలెక్టర్ కి జేసీ దృష్టికి తీసుకువచ్చిస్తే వెంటనే పరిశీలించి మీకు పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశ లో మాల కార్పొరేషన్ డైరెక్టర్లు, డి వి యం సి సభ్యులు, షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత ఘట్టాలు, ఆయన బడుగు బలహీన వర్గాలకు, దేశానికి చేసిన సేవలు గురించి ప్రసంగించారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు పి. యుగంధర్, బాబు, డివిఎంసి సభ్యులు రాజ్ కుమార్, ధన శేఖర్, శంకర్ ,రవి, బాబు, దేవరాజులు ,మునుస్వామి డేవిడ్, సప్తగిరి ప్రసాద్, దాము,ధనలక్ష్మి షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు, మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గాలి వాన బీభత్సం-నేలకొరిగిన చెట్లు

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గాలివాన బీభత్సం సృష్టించడంతో చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మామిడి చెట్ల లోని మామిడికాయలు రాలిపోయి రైతులకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని గంటా వారి పల్లి, ఎగువ కనకాపురం గ్రామాల్లో గాలి బీభత్సం కారణంగా చెట్లు పడిపోయాయి. విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. మామిడికాయలు పలు గ్రామాల్లోని రైతుల మామిడి తోటల్లో మామిడి కాయలు రాలిపోవడంతో రైతులకు అపార నష్టం వాటిల్లిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు



# అంబేద్కర్ ఆశయాలు ఆచరించడమే ఘన నివాళి

## - ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను ఆచరించడమే ఆ మహనీయుడికి ఇచ్చే ఘన నివాళి అని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలో టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి జయహో బాబా సాహెబ్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం అన్నక్యాంటిన్లో 500మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల నిలబడే విధంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కరరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, గున్నం సేవా ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ,నాయకులు నానబాల సుబ్బారావు, కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య, మొండెం బాబు, గూడూరు సుధీర్రెడ్డి, అవధానం సుధీర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రలో ఓ మైలురాయిగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## - ఎమ్మెల్యే డా..కలికిరి మురళీమోహన్

**పూతలపట్టు, మేజర్ న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం చరిత్రలో నిలిచిపోయేలా 134వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎన్నడూ లేని స్థాయిలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఇప్పటివరకు ఇంత భారీ స్థాయిలో జరపడం ఇదే తొలిసారి. ఈ వేడుకల్లో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సీఆర్.రాజన్, చిత్తూరు మేయర్ ఆముదా, చుడా చైర్మన్ కఠారి హేమలత, చిత్తూరు ఎస్పీ మణికంఠన్ చందోల్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా పూతలపట్టులో గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలు, అభిమానులు, నాయకులు, మహిళల సమక్షంలో కుల, మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజల సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జరిగిన ఈ వేడుకలు అంబేద్కర్ ఆశయాల పట్ల ప్రజల నిబద్ధతను ప్రతిబింబించేలా చేసాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ... పూతలపట్టు 20 వేల మంది ఐక్యంగా అంబేద్కర్‌కి నివాళులు అర్పించడం "నాకు ఎంతో గర్వంగా ఉంది", మన పూతలపట్టు మట్టిలో ఇదొక చారిత్రక ఘట్టంగాఅంబేద్కర్ జయంతిని ఇంతటి గొప్ప స్థాయిలో జరుపు కోవడం, అది కూడా కుల, మత, భాషా భేదాలు లేకుండా ప్రజలంతా భాగస్వామ్యులవ్వడం అనేది నిజంగా మన బహుళతా సంస్కృతికి నిదర్శనంగా నిలిచిందన్నారు. రాష్ట్ర టిఎన్టియూసీ ప్రధాన కార్యదర్శి యువరాజుల నాయుడు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, పూతల పట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల



అధ్యక్షులు గిరిధర్ బాబు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాశ్ నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్.పి.జయచంద్ర నాయుడు, చిత్తూరు పార్ల మెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, చిత్తూరు పార్ల మెంటు ఉపాధ్యక్షులు గంగారపు గోపి, ఐరాల జెడ్పీటీసీ సుచిత్ర కన్న య్య నాయుడు, పూతలపట్టు జెడ్పీటీసీ దేవిక, మాజీ జెడ్పీటీసీ లత బాబునాయుడు, పూతలపట్టు మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, యాదమరి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, తవణంపల్లె మండల క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌదరి, ఎన్.పి.ధరణీ నాయుడు, చిత్ర నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షురాలు చిట్టెమ్మ, పూతలపట్టు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కోదండయ్య, పూతలపట్టు ఎస్సీ ఎల్ అధ్యక్షులు సుబ్బరాజులు, నాయకులు గురుస్వామి, గొడుగుచింత దాము, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వి.కోట సిహెచ్‌ని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి : ఎమ్మెలే అమర్

**వి.కోట మేజర్ న్యూస్:** వి.కోటలోని సి.హెచ్.ని ఆసుపత్రిని 30 పడకల నుంచి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయనున్నట్లు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.ఆ మేరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణస్వీకరోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు ఆయన ఘనస్వాగతం తెలియజేశారు.ఆసుపత్రి ఆవరణలో ఆయన మొక్కలను నాటారు.అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్గా సభ్యులు ధీరజ్,సుకన్య, పద్మనాభంలతో కలసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వి.కోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నమోదు అవుతున్న ఓపి ఆధారంగా ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది అని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రిని వంద పడకలకు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇక ఈ ఆస్పత్రికి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందని ఇక్కడి వైద్యులు మరియు సిబ్బంది తోపాటు ప్రస్తుత కమిటీ సభ్యులు సమన్వయంతో మెరుగైన సేవలందించి మరింత మంచి పేరుని తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఆయన సూచిం చారు. ఇక ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా సేవలకు తగిన విధంగా సిబ్బంది నియామకం,ఆస్పత్రి ఆవరణలో తాగునీటి సౌకర్యం, పోస్టుమార్టం గది ఏర్పాటు తదితరులకు కృషి చేస్తామన్నారు.తదనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశమై సమస్యలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు



రామచంద్ర నాయుడు,పార్టీ అధ్యక్షులు రంగనాథ్, రాంబాబు నాయుడు,ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, వి.కోట పంచాయత అధ్యక్షుడు, నారాయణస్వామి, సోమశేఖర్,ఆస్పత్రి సిబ్బంది, వాటిని శాఖ సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు అనంతరం ఈ పంపిణీ జరిగింది. మొత్తం 46 మందికి 52,72,669 రూపాయలు చెక్కుల రూపంలో అందించారు. వైద్య ఖర్చులకు సంబంధించి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఆయన సారథ్యంలో తామంతా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# కొండ మల్లీశ్వర స్వామి సేవలో తహశీల్దార్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామి సేవలో వెదురుకుప్పం తహసిల్దారు బాబు పాల్గొన్నారు. అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

# నేటి నుంచి చౌడేపల్లి నడివీధి గంగ జాతర



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి నడివీధి గంగ జాతరను ఈనెల 15, 16 తేదీలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతరను ఈసారి అంగరంగ వైభవంగా నిర్వహించేలా నిర్వాహకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కుమ్మరి వీధిలో అమ్మవారి ఉత్సవ మూర్తిని తయారు చేసేందుకు ప్రత్యేకించి స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. పట్టణం నుంచి ఇతరు ప్రాంతాలకు వెళ్లిన వారు చేరుకోవడంతో చౌడేపల్లిలో పండగ వాతావరణం నెలకొంది.

# రాజరాజేశ్వరి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు



కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచాయతీ రాజ బంధువుల వీధిలో వెలసిన రాజరాజేశ్వరి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి ఆలయంలో శ్రీరామచంద్రమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలుగా శ్రీధర్ వర్మ వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు,కార్యదర్శి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# నేడు మండల సమావేశం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు నేడు మధ్యాహ్నం సాధారణ సర్వ సభ్య సమావేశం జరగనున్నట్లు మండల ఎంపిడిఓ ప్రమీలరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తారు. అన్ని శాఖల మండల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సమావేసానికి హాజరు కావాలన్నారు. మండలంలోని ఎంపిటిసీలు, జడ్పీటీసీ, సర్పంచ్ లు, మండల జిల్లా కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి బొజ్జల గోపాల కష్ణారెడ్డి జన్మదినం ముందస్తు వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ వార్డులు, తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, విజయ్ కుమార్. క్లస్టర్ కంఠ రమేష్. అడ్వాన్స్ గా కేక్ కటింగ్, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు, నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# పరమశివుని సేవలు జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయాన్ని జడ్పీ చైర్మన్ గోవిందప్ప గారి శ్రీనివాసులు సోమవారం సందర్శించారు. ఆయనను ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు, శివకుమార్, మహేష్‌లు సాదరంగా ఆహ్వానించి స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. అదేవిధంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాజులరామ్మూర్తి, జడ్పిటిసి దామోదర్ రాజు, ఎంపీడీవో లీల మాధవి, ఎంపిటిసి శ్రీరాములు, రఘు, రమేష్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలో భారత రాజ్యాంగం అమలు కావడం లేదు

## -ఏపీఇసీఇఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్




**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** విద్యుత్ సంస్థలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలు కావడం లేదని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జి-3045 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ మండిపడ్డారు.సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రేణిగుంట లోని అక్షయ క్షేత్రం నందు పిల్లలతో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మూడు దశాబ్దాలుగా విద్యుత్ సంస్థలు 1970 రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్ట్ అమలు, గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం, దేశంలో ప్రతి పౌరుడికి ఉన్న హక్కులు విద్యుత్ సంస్థల్లో ఉండే వారికి అమలు కావడం లేదని వాపోయారు. రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న పని ఒక్కటే అయినప్పుడు..జీతాలు మాత్రం తేడాగా ఎందుకు ఇస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వాలు పిఆర్సి సమయంలో రెగ్యులర్ ఉద్యోగస్తులకు ఒకలాగా కాంట్రాక్ట్ లేబర్ కు సంబంధించి 2018 పిఆర్సి ప్రకారం ఇవ్వవలసిన వేతనాన్ని 2014 పిఆర్సిగా అమలు చేయడం బాధాకరమన్నారు.గత వైసిపి ప్రభుత్వం 2018 పిఆర్సి ఇచ్చి సరిపెట్టుకుంది. విద్యుత్ సంస్థలో సమానత్వ హక్కు (రైట్ టు ఈక్వాలిటీ), అందరికీ సమాన అవకాశాలు ఉండాలన్నారు.అయితే వివక్ష చూపరాదని రాజ్యాంగంలో ఉన్నా..అది మాత్రం విద్యుత్ సంస్థలో అమలు కావడం లేదని అన్నారు. భారత రాజ్యాంగంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ఉద్యోగ నియామకాల్లో విద్యుత్ సంస్థలు డిస్కం పరిధిలో నియామకాల్లో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశాడన్నారు.తెలంగాణ తరహాలో విద్యుత్ కార్మికులకు న్యాయం చేస్తామని ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి గతంలో చెప్పారని, యువకులం పాదయాత్రలో ప్రస్తుత విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తమ ప్రభుత్వం రాగానే విద్యుత్ కార్మికులను చేస్తామని బహిరంగ సభలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తమను రెగ్యులర్ చేస్తారనే ఆశతో కార్మికులందరూ ఎదురుచూస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు ఉదయ్ కుమార్,మదన్ కుమార్, గంగయ్య,ఉదయ్ కుమార్,రేణిగుంట కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి
















**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఏ చంద్ర శేఖరన్, రుయా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, ప్రసూతి వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి వీరి ఆధ్వర్యంలో ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు ఘనంగా భీమ్‌రావ్ అంబేద్కర్.. జయంతి నిర్వహించారు. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం డా. బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డా.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఎస్ వి. వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ మాధవి లత, డాక్టర్ సుబ్బారావు, గోవిందు, మురళి, రాజా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సాయినగర్‌లో

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం సాయి నగర్ గ్రామ పంచాయతీలో సోమవారం ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామసభ సర్పంచ్ డి వి.రమణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలేఖ, ఉప సర్పంచ్ సోమశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాసులు, జయముని, దివ్య, గిరి, శ్యామలమ్మ ,టిడిపి నాయకులు సదాశివాచారి, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దపంజాణిలో...

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు గజ మాలలలు వేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్ఓ అనిల్ కుమార్, ఎంపిడిఓ బాలాజీ, గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, ఎంపీపీ రెడ్డప్ప, పెద్దపంజాణి, ఎస్ఐ ధనంజయ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మహానాడు రాయలసీమ జోన్ అధ్యక్షులు కెలవాతి సుబ్రమణ్యం, మండల మహానాడు మండల అధ్యక్షులు మంజునాథ్, ప్రచార కార్యదర్శి తిప్పన్న, మండల్ యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్ మరియు శివయ్య తిరువల్లప్ప,రెడ్డప్ప, ఎల్లప్ప ,బీసీ నాయకులు, మైనారిటి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

### తొట్టంబేడులో

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తాహసిల్దార్ మధుసూదన్ రావు గజమాల వేశారు. ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరదాచారి, రైతు సంఘ ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, దళిత నాయకులు నెత్తం. హరిబాబు, టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ కోట. చంద్రశేఖర్, కారాకొల్లు రమేష్ ,కొన్నలి. రమేష్, టిడిపి మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మండలాధికారులు సురేంద్రనాథ్, రవి, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

### గురవరాజు పల్లిలో

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గురవరాజు పల్లి అంబేద్కర్ యువజన దళిత రజక కాలనీ లో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నరేష్ కుమార్ , మునిరత్నం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హరి, బాలాజి మల్లికార్జున్ పురుషోత్తం భాస్కర్ తదితరాలు పాల్గొన్నారు.

### చౌడేపల్లిలో

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలో వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి నివాళులర్పించారు. అదేవిధంగా మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు ఉచిత అన్నదాన శిబిరం, ఎస్సై నాగేశ్వరరావు కేక్ కట్ చేసి అందరికీ ఖర్చు పెట్టారు. సిపిఎం నాయకుడు డాక్టర్ చంద్ర బాలసముద్రం, కృష్ణమూర్తి, బస్టాండ్ శేఖర్, తులసి, వాసు, దేవదానం తదితరులచే అంబేద్కర్ చిత్రపటాన్ని పట్టణంలో ఊరేగించారు మాల మహానాడు నాయకులు శివకుమార్ కొత్తపల్లి, మనీ, అశోక, కూనపర్తి ఈశ్వర్, కృపామని రాము, రెడ్డిప్రసాద్, సురేష్, ముకుంద, కూనపర్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.

### గుడిపాలలో..

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలోనీ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువత అధ్యక్షులు నంబిక్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామ్ రాజ్,ఆనంద బాబు, ఎరుడ్లై, కుమార్, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కన్వీనర్ డా. నాగరాజు తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో భాగంగా సోమవారం నగరం లోని దర్గా సర్కుల్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల కన్వీనర్ నాగరాజు మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిమ్నకులంలో జన్మించి, ఎన్నో కష్టాల నెదుర్కొని, స్వయంకృషితో అత్యున్నత పదవులను అదిష్టించిన మహా పురుషుడు. కీలకమైన రాజ్యాంగాన్ని పట్టిష్టంగా లిఖించిన ఘనత అంబేద్కర్‌కే చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ నాయకులతో కలిసి నగరిలో డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ . సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఆదర్శనీయమని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయన్న ఎమ్మెల్యే. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

### కుప్పంలో కుప్పం అంబేద్కర్ జయంతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో, చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురు చూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, పార్టీ అధ్యక్షులు మునిరత్నం, మాదేశ్, సచివాలయం అధికారులు, మురళి, రవి పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కూలి సన్నీ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గడిపూడి విజయ్ కుమార్. ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గాదిపాకుల గోపి, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కల రమేష్, ప్రధాకార్యదర్శి భాస్కర్, కోబకు లక్ష్మణ్, రామకృష్ణ, వేంకట సుబ్బయ్య, సుబ్రమణ్యం, రమూర్తి ,మనీ, పార్టీ నాయకులు మహిళా సంఘాలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

### పుంగనూరులో...

**పుంగనూరు, మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత జనసేన నేత వేణుగోపాల్ రెడ్డి పూలమాలవేసి అంజలి ఘటించారు. అలాగే కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆయన వెంట జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు విరుపాక్షి జనసేన నాయకులు శివ చైతన్య రాయల్ చిన్న హరి నాయక్ బాలాజీ నాయక్ బొట్టు శీను రాంపల్లి కృష్ణ పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంబేద్కర్ మళ్లీ పుట్టాలి : ఎస్సీవి నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పుష్ప మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ మళ్ళీ పుట్టాలి అవినీతి రాజకీయాలు ప్రక్షాళన జరిగి పేదల అభ్యున్నతికి అంబేద్కర్ ఆశయాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఎస్సీవీ నాయుడు స్థానిక టిడిపి నాయకులతో వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ స్కిట్ చైర్మన్ గురు దశరదన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### గొప్ప సంఘ సంస్కరణ కర్త అంబేద్కర్ : బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దళిత నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు చెంగయ్య, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, ఆర్కాట్ ముత్తు కమి వెంకటేశ్వర్లు,బాల్ శెట్టి విజయ్ శేఖర్, కొల్లూరు హరినాథ్ నాయుడు, పీఎం చంద్ర, పులి రామచంద్రయ్య, పటాన్ ఫరీద్, పూడి రవి, ఫజల్, పసల సురేష్, ఆరిఫ్, బాబు, రామచంద్రయ్య, కమలాకర్, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

### సంస్కరణలకు ఆధ్యుడు అంబేద్కర్ : జడ్పీటీసీ

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని మండల జడ్పీటీసీ సభ్యులురాలు నన్నం ప్రిస్కిల్లా అన్నారు. పెళ్లకూరులో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు స్థానిక దళిత నాయకులు యాగని జాకబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్పీటీసీ సభ్యురాలు హాజరయ్యారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మించల శంకరయ్య, వి.ఎ.ఎ గంజి దినేష్,దళిత నాయకులు యాగని బెన్నీ,అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.అదేవిదంగా నెలబల్లిలోని సచివాలయం నందు మండల పరిషత్ అధ్యక్షులు పోలం రెడ్డి శేఖర్ రెడ్డి, అక్కగారిపేట నందు భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు,చెంబేడు నందు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లాం విజయ్, కానూరు నందు దళిత నాయకులు సంక్రాంతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ వేడుకలు జరిగాయి.

### బంగారుపాళ్యంలో

14సీటీఆర్49

బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్: స్థానిక హైస్కూల్ నందు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి భారీ పూలమాల వేసి నివాళులు అర్పించిన పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ సభ్యురాలు లలిత కుమారి, రాష్ట్ర పాల ఏకరి సంఘం అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా, మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రా రెడ్డి,ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, థామస్, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,అన్ను, గోవిందస్వామి, మాజీ రాష్ట్ర వడ్డేర కార్పొరేషన్ డైరెక్టర్ మోగిలీశ్వర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, అరుణామల్ రెడ్డి, ఉప సర్పంచ్ కామరాజు. ఎక్స్ ఉప సర్పంచ్ రఘు. నలగాం పల్లి. విజయ్ వెంకటరమణ నాథ్ ల్వెల్. పాస్టర్ యోహాన్. యువత అధ్యక్షులు గజేంద్ర, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ విజయ్ కుమార్, అశోక్, మహేంద్ర, జగదీష్, ముబారక్, జగదీష్, కిరణ్, కుమారస్వామి, గోవిందన్, షాకీర్, ఖాదర్, బాబు రెడ్డి, అనంద రెడ్డి, షణ్ముగం మొగి లేశ్వర్ బాలాజీ,శన్మోగమ్, చిన్నా, దినేష్ ,గాంధీ, సీతా, యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎస్వీ యూనివర్సిటీలో...



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ ముఖద్వారం నందు గల అంబేద్కర్ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బిజెపి అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్ . కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా. పెనుబాల చంద్రశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పొనగంటి భాస్కర్ మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.

### అసమానతలను నిర్మూలించడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిది.

**సత్యవేడు మేజర్‌న్యూస్:** అసమానతలను నిర్మూలించడంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని తిరుపతి జిల్లా సత్యవేడు వైఎస్ఆర్సిపి నియోజవర్గ ఇంచార్జ్ నూక తోటిరాజేష్ కొనియాడారు.సోమవారం బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఆయన పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి నేతలు చంద్రశేఖర్ రెడ్డి,బాలాజీ రెడ్డి,బిరేంద్ర వర్మ,బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.



కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గోవిందస్వామి, శ్రీధర్ రెడ్డి,వంశి రెడ్డి పలని,సోమశేఖర్,ఎంపీ రవి, మస్తానమ్మ, జోసెఫ్, సర్పంచ్ శేఖర్,టెంకాయల కృష్ణయ్య, గురుప్రసాద్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

















## వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలి



**తడ, మేజర్‌న్యూస్:** తడకంద్రిగ బజారులో అనేక సంవత్సరాలుగా వీధి వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేదలకు ప్రత్యామ్నాయ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి తో కలిసి వీధి వ్యాపారుల సమస్యలపై ఆర్డిఓ కిరణ్మయి కి వినతిపత్రం అందజేశారు. సుప్రీంకోర్టు మార్గ నిర్దేశానుసారం వీధి వ్యాపారుల చట్టం 2014 ను అనుసరించి వీధి వ్యాపారులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, గుణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చెరివి బాలు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయితీగా గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సర్పంచి మాట్లాడుతూ ప్రస్తుత ఎండలు విప రీతంగా కారణంగా త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. మురికి కాలువలు శుభ్రం చేస్తారన్నారు. రోడ్డుకి ఇరువైపులా పేడ దెబ్బలు వేయరాదని పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం ఈవో నాగరత్నమ్మ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రత్నారెడ్డి, మురళి, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో అంబేద్కర్ జయంతి



**తిరుపతిరూరల్ మేజర్‌న్యూస్:** రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బీరుదాలభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పిస్తూ, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ సృష్టికర్త డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ భవాని చంద్రశేఖర్, గుడిపల్లి మండల రక్షణ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ లాంటి మేధావి మనదేశంలో జన్మించడం మనకెంతో గర్వకారణమని, తాను రాసిన రాజ్యాంగాన్ని యావత్ భారతదేశం అనుసరిస్తూ ఇప్పటికీ కూడా ఆయన ఆశయాలను దేశ ప్రజలు నిలబెడుతున్నారని. మన రాజ్యాంగాన్ని చాలా దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. ఇలాంటి మహనీయుడునీ ఆదర్శంగా తీసుకుని యువత రాజ్యాంగానికి విలువనిస్తూ రాజ్యాంగాన్ని అర్థం చేసుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయాలుగా ఉండాలన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని గుడుపల్లి మండలంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహించినట్లు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు హేమంబర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం వెదురుకుప్పం మండలంలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పలువురు కోరారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన అంబేద్కర్‌ను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ అన్నారు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను డాక్టర్ రాహుల్ నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు ఆ మహనీయుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సేవలను కొనియాడారు ప్రపంచ దేశాలు డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నారని డాక్టర్ రాహుల్ తెలిపారు.



## రౌడీ షీటర్లు కావద్దు : సీఐ కత్తి శ్రీనివాసులు

**బంగారు పాల్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం మండల పరిధిలోని రౌడీషీటర్లకు కత్తి శ్రీనివాసులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. రౌడీషీటర్లుగా ఉన్నప్పటికీ ఇకపై మీలో మార్పు రావాలని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని గ్రామాల్లో అనవసర గొడవలకు వెళ్లరాదని సీఐ కత్తి శ్రీనివాసులు రౌడీ షీటర్లను ఉద్దేశించి తెలిపారు. యువకులు సత్ప్రవర్తనతో మెలగాలని, లేనిచో మీ భవిష్యత్తు నాశనం చేసుకోరాదని రౌడీ షీటర్లుగా మారవద్దని, మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయిలో వెళ్లడం మీకు ఎంతో మంచిదని సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ దావూద్ భాయ్, కానిస్టేబుల్ అస్గర్, వేదవతి, ప్రకాష్ పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాలలో వేడుకలను ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ బెహరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విజయ్ కుమార్ బెహరా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్గా వ్యవహరించడం అంబేద్కర్ గొప్పతనం అన్నారు.భారతదేశ మొదటి న్యాయ శాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించారని,భారత రాజ్యాంగాన్ని రచించే సమయంలో అనేక దేశాల్లో పర్యటించి ఆ దేశాల రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో కొన్నిటిని భారత రాజ్యాంగంలో పొందుపరచడం సంతోషకరమన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు కోరారు. ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిఎండి కె.సంతోష రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో అత్యున్నత రాజ్యాంగంగా నిలిచిందని కొనియాడారు.సమాజంలో వివక్షను నిర్మూలించేందుకు అంబేద్కర్ పోరాటం సాగించారన్నారు. సంస్థ ఉద్యోగులందరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఎఫ్ఎఎసి) వై.లక్ష్మీనరసయ్య,పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, డి.ఎస్.వరకుమార్, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, పి.హెచ్.జానకిరామ్, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, కృష్ణా రెడ్డి, మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, మురళీ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కార్మికులకు దుస్తుల వితరణ...** ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం నిర్వహంచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ఇబి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ సిఎండి కె.సంతోష రావు చేతుల మీదుగా కార్పొరేట్ కార్యాలయంలో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.జయరామ్,కోశాధికారి శంకరయ్య,లైజన్ ఆఫీసర్ పి.మురళి, తిరుపతి సర్కిల్ నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున తరగతుల నిర్వహించిన నారాయణ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, అలాగే నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలకు కుమ్మగా స్తున్న తిరుపతి జిల్లా ఆర్ఐఓను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలైన ఎన్ఎస్‌యుఐ, గిరిజన నవ సమాజ్, నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఆర్ పల్లి సర్కిల్ లోని నారాయణ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఎన్ఎస్‌యుఐ, జిఎన్ఎస్, ఎన్ఎల్ఎస్ ఏ విద్యార్థి సంఘాల నేతలు జెన్నే మల్లికార్జున, శివ శంకర్ నాయక్,సుందర్ రాజు ఆధ్వర్యంలో తరగతులను బైకాట్ చేసి విద్యార్థులను బయటికి పంపేశారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సోమవారం రోజున సెలవు ప్రకటనంగా ప్రకటిస్తే దానికి భిన్నంగా నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ఇంటర్ బోర్డు నియమ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థులకు తరగతులు నిర్వహించడం దారుణం అన్నారు. సెలవు దినాలలో కూడా తరగతుల నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తూ అంబేద్కర్ జయంతి రోజున క్లాసులు నిర్వహించిన నారాయణ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ,కుమార్, జిఎన్ఎస్ నాయకులు చంద్ర నాయక్,నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులుగా హేమభూషణం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సత్యవేడు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా హేమ భూషణం ఎన్నికయ్యారు. సోమవారం సత్యవేడు లో ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చెంచురత్నం ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న హేమభూషణం అసోసియేషన్ అధ్యక్షులుగా ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న వాసుదేవరావు ఉపాధ్యక్షులుగా, పంచాయతీ రాజ్ శాఖలో టైపిస్టుగా పనిచేస్తున్న రెడ్డి ప్రసాద్ జనరల్ సెక్రటరీగా, మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న నందగోపాల్ ట్రెజరర్గా, ఇరుగుళం జడ్పీ హైస్కూల్లో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న సురేష్‌కుమార్ జాయింట్ సెక్రటరీగా, మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న నారాయణ యాదవ్ జిల్లా కౌన్సిల్ ఒకటి, నాగలాపురం మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న నాగరాజు జిల్లా కౌన్సిల్ రెండుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పంచాయతీ రాజ్ మినిస్టర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు త్రివిక్రమరావు పూలమాల వేసి సత్కరించారు.



## కొత్త ఆర్టీసీ బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ఆర్టీసీ డిపోకు చెందిన నూతన ఆర్టీసీ బస్సుకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పచ్చ జెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు.సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సత్యవేడు టు బెంగళూరు సర్వీసుకు సంబంధించి కొత్త ఎక్స్ప్రెస్ బస్సును ఆయన ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్,ఎస్ఐ రామస్వామి, టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివం,ఎంపీటీసీ బాలసుందరం రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో కొత్త ఆర్టీసీ బస్సుకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం గుమ్మడి కాయతో దిష్టి చేయించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత నాయకులతో కలిసి కొత్త ఆర్టీసీ బస్సుకు పచ్చజెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు. అయితే సకాలంలో ఆర్టీసీ బస్సులను నడిపించే బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. ప్రయాణికుల సేవే పరమావధిగా ఆర్టిసి ఉద్యోగులు పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శశిమోహన్ నాయుడు, మురళి(చికెన్‌చిన్న) శివానందం, గణేష్, రమణ, ప్రభాకర్ రెడ్డి, జనసేన నాయకులు బాలమురళీకృష్ణ, రూపేష్ కుమార్, బిజెపి నాయకుడు మునికృష్ణయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు వి.బాబు, గోవిందయ్య, సురేష, వర్మ, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

